# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 107 పేజీలు: 4 వెల: రూ.4/- సోమవారం 15 డిసెంబర్ 2025 ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## మార్చిలోగా ఏడు ప్రయోగాలు.. సిద్ధమవుతున్న ఇస్రో

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం) గగన్‌యాన్ (మానవ రహిత) సహా ఏడు రాకెట్ ప్రయోగాలను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వరుసగా చేపట్టబోతున్నది. మార్చి 2026లోగా ఈ ఏడు ప్రయోగాలకు ఇస్రో సిద్ధమవుతున్నట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందులో మొదటిది, 'బ్లూబర్డ్-6' శాటిలైట్‌ను వచ్చే వారం ప్రయోగిస్తున్నారు. 'గగన్‌యాన్' మిషన్‌లో మానవ రహిత ప్రయోగం ద్వారా 'వ్యోమిత్రా' రోబోను రోదసిలోకి పంపి, తిరిగి భూమి మీదకు తీసుకురానున్నారు. భారత్ చేపట్టే మానవ సహిత రోదసి యాత్ర (2027లో)కు ఇది సన్నాహక ప్రయోగం లాంటిది.

# రెండో విడతలోనూ కాంగ్రెస్ హవా

### 2 వేలకు పైగా స్థానాల్లో పాగా

### రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సత్తాచాటుతున్న కాంగ్రెస్ మద్దతుదారులు

### కాంగ్రెస్ తర్వాత రెండోస్థానంలో కొనసాగుతున్న బీఆర్ఎస్ మద్దతుదారులు

### ఒక్కొక్కటిగా వెలువడుతున్న ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)

తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు (రాత్రి 10:30గంటల వరకు వచ్చిన సమాచారం మేరకు) ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2198కు పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు





1163, బీజేపీ మద్దతుదారులు 254 స్థానాల్లో గెలుపొందారు. 615 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది.

3 గంటల నుంచి వెలువడుతున్న ఫలితాలు : రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,911 సర్పంచ్, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామ పంచాయతీల్లో ఓట్ల లెక్కింపును చెపట్టారు. దీంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. రెండో విడతలో 4,332 సర్పంచ్ స్థానాలకుగానూ 415, వార్డుల్లో 38,322కి గాను 8,304 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. హనుమకొండ జిల్లా ఐనవోలులో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మహేందర్ విజయం సాధించారు.

నాయకుల మధ్య వాగ్వాదం : పరకాల ఎంపీడీవోపై హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉపయోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించడంలో ఆలస్యం చేయడంపై ఆమెను నిలదీశారు. పరకాల మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని చల్లబర్చారు.



## ఆస్ట్రేలియాలో ఉగ్రవాదుల కాల్పులు

### 10 మంది మృతి, 29 మందికి తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో దారుణమైన ఉగ్రదాడి చోటుచేసుకుంది. ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఉగ్రవాదులు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 29 మంది గాయపడ్డారు. ఈ భయానక ఘటనలో ఓ సామాన్య పౌరుడు చూపిన అసమాన ధైర్యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రాణాలకు తెగించి, ఓ ఉగ్రవాదిపైకి దూసుకెళ్లి అతని చేతిలోని షాట్‌గన్‌ను లాక్కున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఫుట్‌పాత్‌పై నిలబడి ఓ దుండగుడు కాల్పులు జరుపుతుండగా, సమీపంలో కారు వెనుక నక్కిన ఓ వ్యక్తి ఒక్కసారిగా అతనిపైకి దూకాడు. ఇద్దరి మధ్య జరిగిన పెనుగులాటలో ఉగ్రవాది చేతిలోని గన్‌ను లాక్కుని, అతడిని కిందపడేశాడు. ఆ గన్‌ను దుండగుడికి ఎక్కుపెట్టడంతో అతను వెనక్కి తగ్గాడు. అనంతరం ఆ వ్యక్తి తుపాకీని ఓ చెట్టుకు ఆనించి, తాను దుండగుడ్ని కాదు అని పోలీసులు గుర్తించేలా శాంతియుతంగా చేతులు పైకెత్తాడు. ఆదివారం సాయంత్రం యూదుల 'హనుక్కా' పండుగ వేడుకలు జరుగుతున్న ప్రదేశంలో ఈ దాడి జరిగింది. దీనిని ఉగ్రవాద చర్యగా అధికారులు ప్రకటించారు. ఈ దాడిని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్రంగా ఖండించారు. "యూదుల పండుగ రోజున వారిని లక్ష్యంగా చేసుకుని చేసిన క్రూరమైన దాడి ఇది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి ఇతరులను కాపాడిన సామాన్యులు నిజమైన హీరోలు. వారి ధైర్యం ఎన్నో ప్రాణాలను నిలబెట్టింది" అని ఆయన అన్నారు. ఈ దాడిలో ఇద్దరు దుండగులు పాల్గొన్నట్లు పోలీసులు నిర్ధారించారు.

## దళితుల గొంతును అణచివేస్తున్న మోదీ సర్కార్

### మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)

సామాజిక న్యాయానికి పునాదిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దళితుల విద్య, ఉపాధి రంగాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన పురోగతిని వెనక్కి నెట్టి వేస్తోందని విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన తొలి షెడ్యూల్డ్ కులాల సలహా కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ మేరకు మాట్లాడారు.

**అంబేడ్కర్ రాజ్యాంగాన్ని కాపాడుతాం: ఖర్గే**

'బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను బలహీనపరుస్తోంది.



సమానత్వాన్ని ప్రోత్సహించకుండా వివక్షను సమర్థిస్తోంది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మేం ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపడేలా చేయనివ్వం. స్వాతంత్ర్యానికి ముందే కాంగ్రెస్ పార్టీ సమాజంలో వ్యాపించిన వివక్షను నిర్మూలించాలనే సంకల్పం తీసుకుంది. ఆ బాధ్యతను దేశం స్వీకరించాలని గుర్తించిందని ఆ దృక్పథంతోనే కీలక చట్టాలు రూపొందించాం. అంటరానితనాన్ని నేరంగా పరగణించే 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం. అలాగే 1989 ఎస్‌సీ/ఎస్‌టీ (అత్యాచారాల నిరోధక) చట్టం. దళితులపై జరిగే అత్యాచారాలు కేవలం నేరాలు మాత్రమే కాక, సామాజిక న్యాయంపై దాడులని స్పష్టం చేసింది. ఈ చట్టాన్ని రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. తరువాతి కాలంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేశాయి' అని ఖర్గే తెలిపారు.

## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

### ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గ సభ్యులతో భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 19వ తేదీన తెలంగాణ భవన్‌కు రానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం సందర్భంగా కృష్ణా, గోదావరి జలాల విషయంలో, తెలంగాణ రాష్ట్రానికి, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకు పోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి మీద చర్చించనున్నారు. దానితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోదావరి, కృష్ణా జలాలను కొల్లగొడుతున్నా కూడా దానిని అడ్డుకునే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఇటువంటి సందర్భంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హక్కులను కాపాడు కోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని భావించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా తదుపరి నిర్మించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చ జరగనున్నది.

## అక్రమంగా గెలవాలని బీజేపీ చూస్తోంది

### సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)



ఢిల్లీలో 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' పేరుతో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ - ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 'మహాత్మా గాంధీ, అంబేడ్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు.

## తప్పుడు సమాచారం ఇస్తే జైలుకే




### ఖచ్చితమైన డేటా ఇవ్వాల్సిందే

### ఆదాయం, ఇంటి సభ్యులు దాస్తే చర్యలు

### జనాభా లెక్కలపై కఠిన చట్టాలు

### పార్లమెంటరీ స్థానాల వారీ ఇక పరిగణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)

2027లో మొదటిసారిగా డిజిటల్ జనాభా లెక్కల సేకరణకు సిద్ధమవుతోంది. ప్రభుత్వం పౌరులకు డేటా భద్రత, ప్రైవసీకి హామీ ఇచ్చింది. అయితే చట్టం కూడా వాస్తవాల గురించి అంతే కఠినంగా వ్యవహరించనుంది. జనాభా లెక్కల సమయంలో తప్పుడు

..మిగతా 2లో

## బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

### నితిన్ నబిన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ

### కష్టపడి పనిచేసే కార్యకర్త అని ప్రధాని ప్రశంస

### ఆయన శక్తి, అంకితభావం పార్టీని బలోపేతం చేస్తాయని విశ్వాసం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం)



బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్ నియమితులయ్యారు. ఈ నియామకంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నితిన్ నబిన్‌ను కష్టపడి పనిచేసే కార్యకర్తగా, యువ నాయకుడిగా మోదీ అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "నితిన్ నబిన్ జీ

..మిగతా 2లో

# దేశ ఆహార భద్రతలో జాతీయ వరి పరిశోధన సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయం



ఐ ఐ ఆర్ ఆర్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన శాస్త్రవేత్తలు, ఉద్యోగులను అభినందిస్తున్న ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

## డాక్టర్ డి కె యాదవ

బుద్వేల్, డిసెంబరు 14 (నమస్తే ఉదయం): భారత దేశ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్నదని, ఈ రంగంలో రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) అందిస్తున్న పరిశోధన సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయని, భారత వ్యవసాయ పరిశోధన మం డలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సెస్) డాక్టర్ డి కె యాదవ అన్నారు. ఐఐఆర్ఆర్ 11వ ఫౌండేషన్ డే వేడుకలు ఆదివారం రాజేంద్రనగర్ లోని ఆ సంస్థ ఆవరణలో గల ఏస్మిఎస్ శాస్త్రీ ఆడిటోరియంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ ఎం సుందరం అధ్యక్షతన జరిగాయి. ఈ వేడుకలలో డాక్టర్ డి కె యాదవ వర్చువల్ విధానంలో ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. వనిలో నాణ్యమైన జీనోమ్ రైస్ వంటి రకాలను ఐఐఆర్ఆర్ కనుగొనడం సంతోషకరమన్నారు. ఎక్కువ ప్రోటీన్, జింక్ కలిగి తక్కువ గ్లైజమిక్ ఇండెక్స్ ఉన్న వరి రకాలు దేశ ప్రజల ఆరోగ్యాలకు ఎంతో మంచిదన్నారు. దేశ ప్రజల అహార అవసరాలను తీర్చడంతో పాటు వివిధ దేశాలకు ఎగుమతి చేసే విదంగా మన వరి ఉత్పత్తులు ఉ ండాలన్నారు. స్మార్ట్, డిజిటల్ ఇరిగేషన్ విధానాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ ఎం సుందరం నేతృత్వంలో శాస్త్రవేత్తలు వరి పరిశోధనలలో చేసు బిన్న కృషి ని అభినందిస్తున్నానని తెలిపారు. గౌరవ అతిధులుగా వర్చువల్ విధానంలో హాజరై ప్రసంగించిన ఐసీఏఆర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఎఫ్ఎఫ్సీ) డాక్టర్ ఎస్ కె ప్రధాన్, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.వి. సత్యనారాయణ లు వరి పరిశోధన సంస్థ చేపడుతున్న పరిశోధనలు, డీఆర్ఆర్ ధాన్ 50, 75, 100 లాంటి రకాల ప్రాముఖ్యతను, దేశానికి వరి శాస్త్రవేత్తలు అందిస్తున్న సేవలను ప్రశంసిం చారు. గౌరవ అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య డాక్టర్ ఎస్ వి ఎస్ శాస్త్రీ స్మారక ఉపన్యాసం చేశారు. వరి విప్లవం లోటు దశ నుంచి మిగులు దశ కు మార్పు ప్రయాణం అనే అంశంపై ఆయన ప్రసంగి చారు. దేశంలోని వరి ఉత్పత్తి లోటు స్థితి నుంచి మిగులు స్థితికి చేరుకోవడంలో పరిశోధనా విధానాలు, రైతుల పాత్ర కీలకమని అన్నారు. వరి ఉత్పత్తులను అవసరమున్న దేశాలకు ఎగుమతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం మన దేశంలో ఉన్న మిల్లులను అధునీకరించడంతో పాటు ఉన్నతమైన వరి రకాలను మరిన్నింటిని కనుగొనాలన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగడానికి కావాల్సిన మార్గాలను సూచించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ పరిశోధనలు ప్రపంచ అహార అవసరాలను తీర్చేవిదంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ కేవీవీ మాజీ ఉపకులపతి డాక్టర్ ఎస్. కె రావు పాల్గొన్నారు. వేడుకలకు అధ్యక్షత వహించిన ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ, 11సంవత్సరాల ప్రయాణం లో సాధించిన పరిశోదన విజయాలు, అభివృద్ధి చేసిన వరి రకాలు, రైతులకు అందిస్తున్న సాం కేతిక సేవలను సమగ్రంగా వివరించారు.

**ఉత్తమ శాస్త్రవేత్తలు, బెస్ట్ వర్కర్లకు మెమొంటోలు అందజేత :**

ఐఐఆర్ఆర్ లో విశిష్ట సేవలందిస్తున్న శాస్త్రవేత్తలు, ఉ ద్యోగులు, సిబ్బంది, స్కిల్ సపోర్టెడ్ స్టాఫ్ కు మెమోంటోలు బహకరించారు. స్కిల్ సపోర్టెడ్ స్టాప్ విభాగంలో గోవిందమ్మ, పద్మమ్మ లకు మె మోంటోలు బహుకరించారు. పరిపాలన, టెక్నికల్ విభాగంలో అపర్ణదాస్, ఎస్ ఎ హుస్సేన్, పద్మజ, పి.చంద్రకాంత్, డి.శ్రీనివాసరావులకు మెమోంటోలు అందజేశారు. బెస్ట్ రీసెర్చ్ పేపర్ విభాగంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జ్యోతి బద్రీ, డాక్టర్ కె శృతి, డాక్టర్ వై.శ్రీధర్, డాక్టర్ సతీష్ నరేం దర్ చౌహాన్, డాక్టర్ ఆర్ గోపినాథ్. డాక్టర్ కళ్యాణి ఎం బర్బాదికర్, డాక్టర్ ఎస్ విజయ్ కుమార్, డాక్టర్ అంతుల్ వరీస్, డాక్టర్ పి.ఎ లక్ష్మీ ప్రసాద్ లతో పాటు పలువురు శాస్త్రవేత్తలను మెమోంటోలతో అభినం దించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు, డాక్టర్ ఆర్ మహేందర్ కుమార్, డాక్టర్ శితాంశు కుమార్లు పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో సమావేశమైన బీజేపీ నాయకులు

# బీజేపీకి అండగా ప్రజలు

బుద్వేల్, డిసెంబరు 14 (నమస్తే ఉదయం) : అధికార కాంగ్రెస్ పార్టీ మజ్లీస్ పార్టీతో కలసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని మైలార్దేవుపల్లి డివిజన్ – 2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. ఆదివారం టీఎన్జీవోస్ కాలనీలో గల బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మైలార్ దేవుపల్లి డివిజన్ ను ప్రభుత్వం రెం డు బాగాలుగా విభజించిందన్నారు. మజ్లిస్ కు అనుకూలంగా మైలార్దేవుపల్లి డివిజన్ లను చేసిందన్నారు. పాతనగరంలో 25వేల ఓట్లుంటే ఒక డివిజన్ ను ఏర్పాటు చేశారని, రాజేంద్రనగర్ సర్కిల్ లో మాత్రం 40వేలకు పైగా ఓటర్లను చేర్చి డివిజన్లుగా చేశారన్నారు. మజ్లిస్ కు దీటైన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ప్రజలు బీజేపీ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ జోగి రచి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడికె రాజు, బొమ్మరాజు నర్సింహ్మా, బల్ల శ్రీనివాస్ యాదవ్, ఆడికె మహేందర్. జి. శ్రావన్ కుమార్, వై.ప్రభాకర్, గూడిరి అంజి, సాయితేజ, వేణు, విజయ్ లు పాల్గొన్నారు.



అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్) డిసెంబర్ 14 (నమస్తే ఉదయం): చర్లపల్లి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజ చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉ ండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ అయ్యప్ప స్వామి భక్తులు స్వాములు కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బుద్వేల్ పుర వీధులల్లో శ్రీ సత్య సాయి బాబా ప్రేమ ప్రవాహిని రథ యాత్ర లో పాల్గొన్న భక్తులు

# రాజేంద్రనగర్, బుద్వేల్ పురవీధులలో శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర

బుద్వేల్, డిసెంబరు 14 (నమస్తే ఉదయం) : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి రాజేంద్రనగర్, బుద్వేల్ పరిసర బస్తీలు, కాలనీలలో శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర కొనసాగింది. శ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యం లో రాజేంద్రనగర్ మండల కన్వీనర్ శివరాజ్, మాజీ కన్వీనర్ పెండ్యాల రామక్రిష్ణ ల ఆధ్వర్యంలో ఈ రథయాత్ర కొనసాగింది. మేళతాళాలు, భజనలు, వేధ మంత్రాలతో ప్రేమ ప్రవాహిని రథయాత్రలో భక్తులు శ్రీ సత్యసాయి బాబా ను స్మరించుకున్నారు. రాజేంద్రనగర్, బుద్వేల్, గచ్చిబౌళి, మణికొండ, హయత్ నగర్ ప్రాంతాలకు చెందిన శ్రీ సత్యసాయి బాబా భక్తులు ఈ ప్రేమ ప్రవాహిని రథయాత్ర లో పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి బాబా ప్రపంచానికి తన ప్రేమ ను పంచారని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. భజన కార్యక్రమంలో భక్తులు జి. వేణుగోపాల్, జి.లక్ష్మీ, గంగప్ప, పద్మావతి, మాధవి, సూర్యసింగ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు నడుపుతు ఓ వ్యక్తిని ఢీ కొట్టిన యువకులు

బుద్వేల్, డిసెంబరు 14 (నమస్తే ఉదయం) : అర్థరాత్రి మద్యం మత్తులో కారు నడిపి జాతీయ రహదారి ఢివైడర్ ను ఢీ కొని పక్కనే సెక్యూరిటీ గార్డు విధులను నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని ఢీ కొన్న సంఘటన ఇది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. శనివారం అర్థరాత్రి 12 గంటల సమయంలో ఆరాంఘర్ నుంచి గగన్పహడ్ వైపు వెళుతున్న ఏపీ29ఏఎం 7557 నెంబరు కారు ను నడుపుతున్న యువకులు బుద్వేల్ రేల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్న ఏకేఆర్ పెట్రోల్ పంపు ము దు జాతీయ రహదారి పక్కన ఉ న్న గ్రిల్స్ ను ఢీ కొట్టింది. అక్కడితో అగకుండ పక్కన సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న జాహేద్ (30) ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జాహేద్ కాలు విరిగింది. మద్యం మత్తులో కారు నడుపుతున్న యువకులు ప్రమాద స్థలంలోనే కారు ను వదిలి పారిపోయారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు కారు నెంబరు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




ప్రమాదానికి కారణమైన కారు



# తప్పుడు సమాచారం ఇస్తే జైలుకే

మొదటి పేజీ తరువాయి...

సమాచారం ఇవ్వడం శిక్షార్హమైన నేరం. నియమాలు చాలా కఠినంగా ఉన్నాి. జనాభా లెక్కల సేకరణ అనేది కేవలం ఒక గణాంక సర్వే మాత్రమే కాదు. ఒక రాజ్యాంగ, పరిపాలనా ఆధారంగా ఈ లెక్కల్ని పరిగణిస్తారు. జనాభా లెక్కల డేటా పార్లమెంటరీ నియోజకవర్గాలు, సంక్షేమ కేటాయింపులు, రిజర్వేషన్ విధానం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రాష్ట్రాలకు నిధులు వంటివి నిర్ణయిస్తుంది. అందుకే తప్పుడు సమాచారాన్ని జాతీయ ప్రణాళికకు హాని కలిగించే చర్యగా చట్టం పరిగణిస్తుంది. జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం, ప్రతి వ్యక్తి జనాభా లెక్కల అధికారులకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి చట్టానికి కట్టుబడి ఉంటారు.జనాభా లెక్కల సమయంలో ఎవరైనా కావాలని తప్పుడు సమాధానాలు ఇస్తే, చట్టం 1000 వరకు జరిమానా విధించడానికి అనుమతిస్తుంది. జనాభా లెక్కల సేకరణను శారీరకంగా లేదా డిజిటల్ పరికరాల ద్వారా నిర్వహించినా ఇది వర్తిస్తుంది. ఇందులో ఇంటి సభ్యులను దాచడం, వయస్సు, ఆదాయ వర్గం లేదా వృత్తి గురించి తప్పుగా చెప్పడం లాంటి విషయాలు ఉన్నాయి. జైలు శిక్ష సాధారణంగా విధించే శిక్ష కాదు. కానీ ఇది తీవ్రమైన లేదా పెద్ద కేసులలో ఇలాంటి శిక్ష వర్తిస్తుంది. తప్పుడు సమాచారం ఇవ్వడంతో పాటు, జనాభా లెక్కల పనికి ఆటంకం కలిగించడం, జనాభా లెక్కల రికార్డులను మార్చడం లేదా పదేపదే సహకరించకపోవడం లాంటి నేరానికి పాల్పడితే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు. సెక్షన్ ఎనిమిది ప్రకారం, ప్రతి వ్యక్తి జనాభా లెక్కల ప్రశ్నలకు నిజాయితీగా తమ సమాధానం చెప్పాలి. అదేవిధంగా, శిక్షకు సంబంధించిన సెక్షన్ 11 ప్రకారం, సమాధానం చెప్పడానికి నిరాకరించడం, తప్పుడు సమాధానాలు ఇవ్వడం, వాస్తవాలను దాచిపెట్టడం లేదా జనాభా లెక్కల పత్రాలు, ఇంటి నంబర్ గుర్తులను మార్చడం నేరం కింద పరిగణిస్తారు. నిజాయితీని ప్రోత్సహించడానికి, జనాభా లెక్కల చట్టం మీ డేటాపై గోప్యతను అందిస్తుంది. సెక్షన్ 15 ప్రకారం, జనాభా లెక్కల డేటాను కోర్టులో సాక్ష్యంగా ఉపయోగించకూడదు. ఇది పోలీసు, పన్ను అధికారులు లేదా ఇతర విభాగాలతో పంచుకోరాదని, చట్టపరమైన చర్యలలో వ్యక్తికి వ్యతిరేకంగా ఉపయోగించకూడదని చట్టం చెబుతోంది.



# భారత రాజ్యాంగంపై అందరూ అవగాహన కలిగి ఉండాలి:

## కొయ్యడ వెంకటయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ సర్కిల్ ) డిసెంబర్ 14 ( నమస్తే ఉదయం ):- భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్పీఎస్ జవహర్ నగర్ అధ్యక్షులు కొయ్యడ వెంకటయ్య అన్నారు. ఆదివారం గృహాలు సర్కిల్ పరిధిలోని మున్సిపల్ సమీపాన బాలాజీ నగర్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 70వ జ్ఞానమాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ కార్పొరేషన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొయ్యడ వెంకటయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మొత్తం పాఠ్యపుస్తకంలో చేర్చుతు ప్రజలకు భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించాలన్నారు. భారత రాజ్యాంగ గ్రంధాన్ని అందరి సహాయ సహకారాలతో అవగాహన కల్పిస్తు, ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగం గ్రంథం ఉ ండేలా బాధ్యత అందరిపై ఉందన్నారు. బిఆర్పిఎస్ నిర్వహకులు ప్రత్యేక చొరవ చూపి భారత రాజ్యాంగాన్ని బృందాన్ని అందించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు, కొమ్ము ఇలాకాంత్, కళాకారులు గడ్డం గిరి, అశోక్, తదితరులు పాలుగోన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత




బుద్వేల్, డిసెంబరు 14 (నమస్తే ఉదయం) : ఆటోలో రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తుండగా అత్తాపూర్ పోలీసులు వలపన్ని పట్టుకుని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. అత్తాపూర్ శివాజీనగర్ లో ఉన్న ఓ రేషన్ దుకాణం నుంచి ఆదివారం రాత్రి డీసీఎం లో ఐదుగురు వ్యక్తులు 15 టన్నుల రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆటోలో ఉన్న రేషన్ బియ్యం తో పాటు ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందజేసి రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు.

# బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

మొదటి పేజీ తరువాయి...

కష్టపడి పనిచేసే కార్యకర్తగా తనను తాను నిరూపించుకున్నారు. ఆయనకు సంస్థాగతంగా అపారమైన అనుభవం ఉంది. బీహార్‌లో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన రికార్డు ఆకట్టుకుంటుంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆయన ఎంతో శ్రద్ధగా పనిచేశారు" అని కొనియాడారు. "నితిన్ నబిన్ వినయపూర్వక స్వభావం, క్షేత్రస్థాయిలో పనిచేసే శైలి అందరికీ తెలిసిందే. రానున్న కాలంలో ఆయన శక్తి, అంకితభావం మన పార్టీని మరింత బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు నా శు భాకాంక్షలు" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

# జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి: పిల్లి రామచందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి సర్కిల్, నేరేడ్మెట్ ) డిసెంబర్ 14 (నమస్తే ఉదయం): జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర హడాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నేరేడుమెట్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఆడహాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్యలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి నేరేడుమెట్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుమ్మడి హరిప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ, జర్నలిస్టులు అందరిదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తేవాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని గుర్తు చేశారు. గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. కేంద్రం వెంటనే 29



మల్కాజిగిరి టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా 3 వ మహాసభలో పాల్గొన్న పలువురు నాయకులు..

చట్టాలకు కోడ్లను తేవడాన్నీ తీవ్రంగా ఖండిస్తు వాటిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాసిన బాధ్యత ఉందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి సలీమ మాట్లాడారు. గత కార్యక్రమాల నివేదికను గుమ్మడి హరిప్రసాద్ ప్రవేశపెట్టారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తీర్మానం చేశామన్నారు. బానోతు రవి, పి మోహన్ రెడ్డి, కొండ స్వామి , జి రోజా రాణి తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లాకార్యవర్గం టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పి మల్లేశ్, ఉపాధ్యక్షులుగా జి రోజా రాణి, ఎం రామ్ బాబు, నరేంద్ర, కార్యదర్శిగా బానోతు రవి, సహాయ కార్యదర్శులుగా ఐ సత్యనారాయణ, సింగం రాజు, జె సుధాకర్, కోశాధికారిగా మధు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, పాండు, హుస్సేన్, రజనీకాంత్, కోడెపాక మహేందర్, పి నరసింహ, అరుణ్ కుమార్, ఏ విష్ణు, సిహెచ్ నరసింహ, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రెడ్డి, పి కిరణ్, బి చైతన్య రెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా వినోద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుమ్మడి హరిప్రసాద్, బాలు, ఎస్ రాజేంద్ర ఎన్నికైనట్లు వారు తెలిపారు.



# ఎర్రబెల్లికి.. కడవెండి అడ్డా

### బిఆర్ఎస్ అభ్యర్థి భాషిపాక రాములును గెలిపించండి

### కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మళ్ళీ మోస పోవద్దు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం): జిల్లాలోని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి భాషిపాక రాములు ఎన్నికల ప్రచారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గం ఇంచార్జీ ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎర్రబెల్లికి కడవెండి అడ్డా అని, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భాషిపాక రాములు టూత్ పేస్ట్ గుర్తుకు అలాగే వార్డ్ మెంబర్స్ గుర్తులకు ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ మోసపోవద్దని స్థానిక అభ్యర్థులను గెలిపించుకొని కడవెండికి తన పిఆర్ మంత్రిత్వ శాఖ ద్వారా దాదాపు మూడు కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశానని వివరించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాములును సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో దుర్గామాత ఆలయం, శివాలయం, బొడ్రాయి తదితర అభివృద్ధి పనులను తన సొంత డబ్బులతో నిర్మిస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. తాటిపల్లి మహేష్ మాట్లాడుతూ భాషిపాక రాములు నిజాయితీ గల వ్యక్తి నిక్కార్సైన వ్యక్తి కాబట్టి ఆయన గెలుపు కోసం మనమందరం పాటుపడా లన్నారు. ప్రత్యర్థి పక్కన బకాసురులైన బావ బామ్మర్దులు, ఇస్కాసురులైన అన్నదమ్ములు ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచి ఒకవేళ గెలిస్తే వాగు మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇది ప్రజలంతా గమనించి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు, మాజీ సర్పంచ్ పడమటింటి కొమురయ్య, మజార్ పాషా, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్ అభ్యర్థులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### జోరుగా ప్రచారం చేస్తున్న జీడి ఎల్లయ్య

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం) : కడవెండి గ్రామ సర్పంచిగా ఒకసారి అవకాశం ఇవ్వాలని సిపిఐ మిత్రపక్షాల అభ్యర్థి జీడి ఎల్లయ్య ప్రజలను కోరారు. ఆదివారం దేవరుప్పుల గ్రామంలో మూడవ విడత ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ మరియు మిత్ర పక్షాలు బలపరిచిన అభ్యర్థి జీడి ఎల్లయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలోని సమస్యలను పరిష్కారం చేయడానికి తన వంతుగా కృషి చేసిన వ్యక్తికి గతంలో సపోర్ట్ చేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందన్నా రు. కడవెండి గ్రామ ప్రజలు గెలిపించుకుని గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు, బెజగం ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నూరి రాంబాబు, పెద్ది రమేష్,మాసంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా రెండవ విడత పోలింగ్

### 88.52 శాతం పోలింగ్ నమోదు

### పోలింగ్ నిర్వహణ ను పరిశీలించిన అబ్సర్వర్, కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14(నమస్తే ఉదయం): జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతం గా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన పోలింగ్ లో 88.52శాతం నమోదు అయ్యిందన్నారు. ముందుగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి ని పరిశీలించారు. అనంతరం పెంబర్తి, శామీర్ పేట్, తమ్మడ్ పల్లి లో పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి... అక్కడ జరుగుతున్న పోలింగ్ నిర్వహణ ను నిశితం గా పరిశీలించారు. పోలీస్ బందో బస్తు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ అధికారుల పని తీరు ను అబ్జర్వర్, కలెక్టర్ దగ్గరుండి పరిశీలించి... ఆర్వో లకు, మైక్రో అబ్జర్వర్ లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు



బోడుప్పల్ లో ఎఫ్ ఉ ఎఫ్ నూతన ఫుడ్ కోర్టును ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్.

# ఎఫ్ & ఎఫ్ నూతన ఫుడ్ కోర్టు ప్రారంభం

బోడుప్పల్, డిసెంబర్ 14(నమస్తే ఉదయం) బోడుప్పల్ లో ఎఫ్ ఉ ఎఫ్ నూతన ఫుడ్ కోర్టును తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఫుడ్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... స్థానికంగా ఇలాంటి నూతన వ్యాపారాలు ప్రారంభం కావడం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అవుతుందన్నారు. ఇలాంటి వ్యాపారాలు రావడం ప్రాంత అభివృద్ధికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. వ్యాపార రంగంలో ముందుకు వచ్చే యువతను ప్రోత్సహిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోనేటి ప్రార్థన మందిరంలో మహిళల క్రిస్మస్ వేడుకలు



చర్చ్ మహిళల తో రెవరెండ్ ఎస్ యేసు మణి

బుద్వేల్, డిసెంబరు 14 (నమస్తే ఉదయం) : ప్రపంచ మానవాళికి ప్రేమను పంచిన మహనీయుడు యేసు క్రీస్తు అని రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ కోనేటి ప్రార్థన మందిరం పాస్టర్ రెవరెండ్ ఎస్ యేసుమణి అన్నారు. రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లో ఉన్న కోనేటి ప్రార్థన మందిరం లో ఆదివారం మహిళల క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ ఎస్ యేసుమణి బైబిల్ సందేశాలను అందజేశారు. డిసెంబరు నెల రోజుల పాటు క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు

అమరచింత, డిసెంబర్14 (నమస్తే ఉదయం)రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం అమరచింత మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అమరచింత మండలంలో 14గ్రామ పంచాయతీలకు గాను నాగర్ కడ్మూర్, చింతరెడ్డి పల్లి గ్రామాలు ఏకగ్రీవం కాగ మిగిలిన చంద్రఘడ్, చంద్రనాయక్ తండా, ధర్మపురం, ఈర్లదిన్నె, కొంకనివానిపల్లి, కిష్టంపల్లి, మస్తీపుర్, మిట్టనందిమల్ల, నందిమల్ల, నందిమల్ల ఎక్స్ రోడ్డు,పాంరెడ్డిపల్లి, సింగంపేట గ్రామాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. చలితో ఉదయం నుంచి మందకొడిగా సాగినా, 10 గంటల అనంతరం ఊపందుకుంది. కొన్ని గ్రామాల్లో ప్రజలు బారులుదీరి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు వీల్చైర్లు అందుబాటులో ఉంచారు. పోలీసులు వారికి సహకారం అందించారు. ఎన్నికలు పార్టీ రహితంగా జరిగినప్పటికీ బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరికి వారు తాము కాంగ్రెస్, భారాస, భాజపా మద్దతుదారులమని ప్రచారం చేసుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత బ్యాలెట్లను లెక్కించి విజేతలను ప్రకటించారు.



ఈర్లదిన్నె గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న తాజామాజీ సర్పంచ్ చుక్క లక్ష్మీదేవి ఆశిరెడ్డి





నందిమల్ల ఎక్స్ రోడ్డులో ఓటు హక్కు వినియోగించిన తాజా మాజీ సర్పంచ్ మరాలీ రామలింగమ్మ లక్ష్మారెడ్డి

# గది లోపల ఉన్న బాబును కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

బుద్వేల్ డిసెంబరు 14 (నమస్తే ఉదయం) : ఒకటిన్న సంవత్సరాల బాలుడు ఆడుకుంటు గదిలోకి వెళ్లి తలుపు దగ్గరికి వేయగానే అది లాక్ అయిపోయింది. మరో గది లో ఉన్న తల్లిదం డ్రులకు ఏమి చేయాలో తోచక అగ్నిమాపక శాఖ కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన లం గరాజ్ అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆ బాబు నివాసం ఉండే ఇంటికి చేరుకుని రెస్క్యూ చేసి గది లోనుంచి బాబు ను సురక్షితంగా కాపాడారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి...... రాజేం ద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ శివానగర్ పిల్లర్ నెంబర్ 154 సమీపంలో కుమార్ కనిష్క్ కుటుం బం నివాసం ఉంటుంది. వారికి సంవత్సరంన్నర వయస్సున్న ఆరవ్ మెహత అనే కుమారుడు ఉన్నాడు. అదివారం మధ్యాహ్నం బాబు అడుకుంటు మరో గదిలోకి వెళ్లి తలుపులు వేసుకోవడం తో ఆ గది డోర్ లాక్ అయ్యింది. బాబు తల్లిదండ్రులు డోర్ తీయడానికి ప్రయత్నించగా అది రాలేదు. దీంతో వారికి ఏమి అర్థం కాక అగ్నిమాపక శాఖ కు ఫోన్ చేశారు. సమాచారం అం దుకున్న లంగర్హౌజ్ అగ్ని మాపక సిబ్బంది వెంటనే శివానగర్ లోని కుమార్ కనిష్క్ ఇంటికి చేరుకుని తలుపు బ్రేక్ చేసి బాబును సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో లంగర్ హౌస్ అగ్నిమాపక శాఖ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ తాహేర్ అలీఖాన్, బి.సంతోష్ కుమార్ , వై.శ్రీకాంత్ రెడ్డి , కె సురేందర్ పాల్గొన్నారు. తమ బాబు ను రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడిని అగ్నిమాపక సిబ్బందికి కుమార్ తనిష్క్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



బాబును కాపాడిన లంగర్ హౌస్ అగ్ని మాపక సిబ్బంది

# ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్‌గా చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి

## భారీ మెజార్టీతో విజయం సాధించిన వెంకటమ్మ







అమరచింత, డిసెంబర్14 (నమస్తే ఉదయం) అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి ప్యానెల్ 8వార్డులలో విజయఢంకా మోగించారు. గ్రామ సర్పంచ్ గా చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి తమ సమీప ప్రత్యర్థి మేకల వెంకటమ్మ పై 382 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. చుక్క వెంకటమ్మకు 606 ఓట్లు పోల్ కాగ మేకల వెంకటమ్మకు 224 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థిపై దాదాపు 382 ఓట్ల మెజార్టీ తో ఘనవిజయం సాధించిన చుక్క వెంకటమ్మను గ్రామ ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతించారు. అలాగే చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి 8వార్డు సభ్యులు గెలుపొంది క్లీన్ స్వీప్ చేశారు. మొదటి వార్డు మెంబర్ గా మొరెడ్డి శ్రీనివాస్ 27ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. రెండో వార్డు సభ్యులుగా లక్ష్మీ 8ఓట్ల మెజార్టీ, మూడో వార్డు మెంబర్ గా చుక్క లింగా రెడ్డి 27ఓట్లు, నాలుగో వార్డు సభ్యులు సహదేవమ్మ 18 ఓట్ల మెజార్టీ, అయిదోవార్డు మెంబర్ గా చాకలి మున్నెప్ప 3 ఓట్ల మెజార్టీ, ఆరో వార్డు మెంబర్ గా కుర్వ శివలింగమ్మ 40 ఓట్ల మెజార్టీ, ఏడవ వార్డు నంబర్ గా రవి 35 ఓట్ల మెజార్టీ, ఎనిమిదవ వార్డు దామోదర్‌రెడ్డి మెంబర్ గా 40 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఇంత భారీ మెజార్టీతో నన్ను ఆశీర్వదించిన ఈర్లదిన్నె గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మా మీద నమ్మకం ఉంచి ఓటేసిన ప్రతి ఒక్క ఓటరు మహాశయునికి మా విజయానికి రోజుకొక క్షణం కష్టపడి తోడ్పడిన నిస్వార్థ కార్యకర్తలందరికీ పేరు పేరున రుణపడి ఉంటానని, గ్రామ అభివృద్ధి మా ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తాను అని తెలిపారు. చుక్క వెంకటమ్మ విజయంలో అన్ని సామాజికవర్గాల ప్రజలు గ్రామ యువత, మహిళలు, పెద్దలు కీలకపాత్ర పోషించారు. గ్రామంలో పండుగా వాతావరణం నెలకొంది.

# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి



కౌకుంట్ల గ్రామంలో ఓటు వేసి సిరా చూపుతున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా రెడ్డి



కౌకుంట్ల పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, డిసెంబర్ 14(నమస్తే ఉదయం)రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.రెండో విడుత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కౌకుంట్లలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం వద్ద స్థానికులతో కలసి వచ్చి ఓటు హక్కును పి.సబితాఇంద్రారెడ్డి వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆరోపించారు.బీఅర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఇళ్లల్లో బంధించి,కాంగ్రెస్ నాయకులు డబ్బు మద్యం పంపిణీ చేసే విధంగా సహకరించారని ఆరోపించారు.

# నూతన క్రికెట్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే





పటాన్ చెరు, డిసెంబర్14 (నమస్తే ఉదయం): క్రీడలపై విద్యార్థి దశ నుంచే ఆశక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ తెల్లాపూర్ పరిధిలో మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమిని ఆదివారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ పరిధిలో క్రీడలకు సంబంధించిన అకాడమీలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, నాగరాజు, బాబ్జీ, కొమరయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ ఆందోళనలో భాగంగా

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం




పటాన్ చెరు, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం): ఓటు చోరీకి బిజెపి, ప్రధాని మోడీ కారణం అంటూ దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా నిరసన ధర్నాను సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఐఎన్ టియుసి, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్కురి నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు జాతీయ స్థాయిలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో డిల్లీలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మద్దతుగా పటాన్ చెరు పట్టణ జాతీయ రహదారి పై బీజేపీ పార్టీ, ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన ధర్నా నిర్వహించారు. గత సంవత్సరం పార్లమెంట్ ఎన్నికలతో పాటు మహారాష్ట్ర,బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మరియు వారి భాగస్వామ్య పార్టీలు ఓడిపోతాయని అనేక సర్వేలు చెప్పినప్పటికీ ఎన్నికల కమిషన్ పై ఒత్తిడి తెచ్చి ఈవీఎం లను పూర్తిగా అక్రమ పద్ధతిలో మార్పులు చేస్తూ ఓట్ చోరికి ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వం పూనుకుందని అన్నారు. బీహార్ ఎన్నికల్లో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు మధ్య రెండు లక్షల ఓట్ల తేడా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ, మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నది అని వచ్చే రోజుల్లో ప్రజల మద్దతును కూడా గట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, రాష్ట భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు గంగాధర్, రవి గౌడ్, నాయకులు సురేష్ సుధాకర్ ,యువరాజ్, రవి ముదిరాజ్ ,సతీష్ అక్షిత్, మహిళా నాయకురాలు జ్యోతి, సుగుణ, లక్ష్మీ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.





అత్తాపూర్ లో జరిగిన విఠల్ రుక్మిణి యాత్రలో టిఆర్ఎస్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు. వనం శ్రీరామ్ రెడ్డి అమ్మవారి పల్లకిని పురవీధులలో మోస్తూ శోభాయాత్రను నిర్వహించారు.



# అయ్యప్ప ఆశీస్సులు అందరిపైనా ఉండాలి: ఎమ్మెల్యే

పటాన్ చెరు డిసెంబర్ 14( నమస్తే ఉదయం): అయ్యప్ప ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థించినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ లోగల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన స్వామివారి ఆభరణాల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.



# నిస్సహాయ కుటుంబానికి అండగా నిలిచిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 14 (నమస్తే ఉదయం): గుండెపోటుతో మరణించిన వలస కూలీ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి. బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో నివాసముంటున్న కుమార్ (35) అనే వ్యక్తి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన కుమార్, జీవనోపాధి కోసం బొల్లారానికి వలస వచ్చి గత 25 సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్నారు. కుమార్ మరణంతో ఆయన భార్య తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. రోజు కూలీపై ఆధారపడే ఆ నిరుపేద కుటుంబం వద్ద, భర్త మృతదేహాన్ని వారి స్వస్థలమైన శ్రీకాకుళంలోని తల్లిదండ్రుల వద్దకు పంపించేందుకు కనీసం రవాణా ఖర్చులకు కూడా డబ్బు లేని దయనీయస్థితి.దీంతో ఇలాంటి నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబాలకు, పేదలకు అండగా ఉంటారని పేరున్న బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే వెంకటరెడ్డి నగర్‌లోని కుమార్ మృతదేహాన్ని చూసి చలించిపోయిన ఆయన, మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి తక్షణ సాయంగా □10,000/- ఆర్థిక సహాయం అందించారు. తమ బాధను తెలుసుకుని, వచ్చి సాయం చేసినందుకు ఆ కుటుంబ సభ్యులు మరియు స్థానికులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, “మనిషిగా పుట్టినప్పుడు తోటి మనిషికి సాయం చేయాలనేది మా నాన్న చెప్పిన నీతి ప్రకారం కులం,మతం, ప్రాంతంతో నాకు సంబంధం లేకుండా పేదవాడికి ఆపద వచ్చినప్పుడు నేను ఎప్పుడూ అండగా ఉంటాను అని చెప్పారు.

# నందిమల్ల ఎక్స్ రోడ్డు సర్పంచ్‌గా విజయభారతీ



అమరచింత, డిసెంబర్14 (నమస్తే ఉదయం) అమరచింత మండలం నందిమల్ల ఎక్స్ రోడ్డు సర్పంచ్ గా విజయభారతీ 90ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగగా, మద్యాహ్నం 2 నుంచి ఓట్ల లెక్కింపు కొనసాగించారునందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామ పంచాయతీలో గెలిచిన వారి వార్డు మెంబర్ల వివరాలుమొదటి వార్డు విజయలక్ష్మీ సుకర్ణ -1 ఓటు మెజార్టీతో విజయం సాధించారు. రెండో వార్డులో చుక్క సుజాత 5ఓట్లు, మూడో వార్డు బి.కృష్ణ 17 ఓట్ల మెజార్టీ, నాలుగో వార్డు మనోహర్ 20 ఓట్ల మెజార్టీ, అయిదో వార్డు పావని 12 ఓట్లు, ఆరో వార్డు భాస్కర్ 16, 7 వార్డు కృష్ణవర్ధన్ (33-15) 18 ఓట్ల మెజార్టీతో, 8 వార్డులో చిన్న భీమన్న 8 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733